# శాంతి

"శ్రీ భమిడిపాటి"



నీలి ఆకాశం మీద నడినెత్తిని నాట్యమాడుతున్నాడు చండకిరణుడు ప్రచండ తేజముతో.

నాలుగు వైపులా కారుచీకట్లు క్రమ్మేసినట్లుంది. నాచుట్టూరక్తపు కాలవలు పరుగెడుతున్నాయి.

హృదయమంతా మండి. వాడిపోయింది. మధ్యనో చిచ్చుతో.

లోకంలో చీకటి అంతా అక్కడికే చేరుకుంది. మధ్యమండుతూంది ఒకటి — చుట్టూ మండి గుండెైనవి ఎన్నోవున్నాయి.

స్వాతంత్ర్యము లభించినందుకు, నలుమూలలకు తన కీలాలు పంపిస్తూ విజృంభిస్తున్నాడు అగ్నిహోత్రుడు.

"తగలడ్తోంది ఒక ఆనందరాశి, ధర్మమూర్తి. శాంతిదేవత। అవును।....మంటల్లో....తగలెడ్తూంది నా ఆత్మని।....నిజమేనా?....ఏమో।....

నిజమే। అవేకదూ ఆ మాధుర్యమూర్తి మృదుపాదాలు। చిటికిన వ్రేలికా ఆభరణం।"

పాదములమీదకు పడుతూ ఆమె ముఖాన్ని. హృదయాన్ని జ్ఞప్తికి తెస్తూవుంది ఆమె తెల్లంచుల గళ్ళచీర.

"ముఖంచూచే భాగ్యం వుందా?"

అలా తిరిగినాను, "ఏదీ?"....

ముఖమల్లా నల్లగా మాడిపోయి, ఫాలభాగాన్ని కప్పేసిన చింపిరి జుత్తుతో కలిసిపోయింది, అందులో ·ధగధగా' లాడుతున్నై రెండూ రెండు నిప్పుకణాల్లా కళ్ళు.

అలా చెట్టుకు ఆనుకుని చూస్తూ, చెట్టుతో సఖ్యంచేసికున్న ఆ సాధుజీవి ఎవరో?

ఈలోకంలో లేనట్టుంది. ·జీవకళ లేశ మాత్రమేని గానరాదు.

నాకళ్ళ ఎదుట గిర్రున తిరగాయి అనేక సంఘటనలు.—మాతల్లి కళ్ళు మూయగానే, చేతుల్లో చూస్తూ ప్రాణం వదిలేశిన, నాన్నగారు.

భర్త చనిపోయిన వార్త వినగానే నిలువునా కూలిపోయిన ఒక యిల్లాలు. అలాగే....

అలాగే అయిందా? పాపం!"

ఏం? యువకుడిలాగున్నాడే? అంత దౌర్బల్యడా? దుర్బలుడయినా మరణం ఆ సన్నంచేసే అంతటి బాధేమొచ్చింది? నాకు నిజంగా అప్పటికయిలే, మూడు మరణాలు!

అయినా చూద్దాం!

దగ్గఱగా వెళ్లాను. కదిలికలేదు. శరీరంమీద చేయివేశాను. ఊపిరాడినట్లయింది.—నాకున్నా—

"వచ్చారూ? మీకోసమే ఎదురుచూస్తున్నా?"

ఆకస్మాత్తుగా వచ్చాయా మాటలు నోటివెంట. ముఖంలోలేని సజీవత తెచ్చి పెట్టుకునే ప్రయత్నంలా అగుబడ్తూంది, ఆత్రుతతో దేనికో ఎదురు చూస్తున్నట్టుంది.

నాకేమీ అర్థంగాక చూస్తున్నా. మాటాడకుండా.

"ఓహో! మీరా? మీరుకాదు! ఎవరుబాబూ తమరు? ఏం చూద్దామని వచ్చారు ఆఖరు చూపు?"

"ఆఖరు చూపేగదూ, నువ్వు చూస్తున్నది? కాని నువ్వుకూడ ఆఖరుచూపులోనే ఉన్నావేం?"

"దహించుకపోతూంది! తగలడ్తూంది నాశాంతి. నశించి పోయింది నా ఆత్మ!"

"శాంతిదేవతే తగలడ్తూంటే. శాంతి శకలంకి కారణ మడుగుతున్నావా? పిచ్చివాడా!".

"పిచ్చివాడ్నే! చేతులారా చేశాను, చేతులారా చేసుకున్నాను, నావంటి జీవులు ఈ ప్రపంచంలో వుంటే, కొన్నాళ్ళకు ఈలోకం శాంతి శూన్యమైపోతుంది. మా శాంతితోపాటు ప్రపంచ శాంతి ప్రదేశ మేర్పరుచుకుంటూందీ అశాంత వాతావరణంతో కూడియున్న శాంతి ప్రదేశంలో."

అని ఓ పెద్దనిట్టూర్పువిడిచి ఊరుకున్నాడు నుదుటి రేఖలు దగ్గరిసాకూడి, దూరమైపోయాయి· వాటిస్థానంలో సన్నని అచ్చుమాత్రం వుంది, అదనశ్యమైన విచారరేఖలకు చిహ్నంగా.

ఆ ముఖంలో పరిచయం. ఆరేఖల్లో పెద్ద కథ అగుబడుతోంది నా కండ్లకు.

ఏమీ మాటాడకుండా కూర్చున్నాం రెండు నిమిషాలు. ఆ నిశ్శబ్దంలో కలుగచేసుకుంది తగలడుడూన్న పేళ్ళ చప్పుడు.

"మాశాంతి- ఆరోజుల్లో ఎంతవింతగా వుండేది! కలా? నిజమా? నిర్ణయించలేకున్నాను. శాంతి ప్రకృతి బాల ఆమెలో ప్రకృతి అనంత సౌందర్యమంతా, ఒకటి ఒకటిగా చేరుకుంది. అన్నీ చేరి మళ్ళా పకృతితో కలిపేశాయి. ఇలా గెందరెందర్నో కలుపుకోబట్టే, ప్రకృతికంత అందమూ, కాంతిన్నూ.

మొదటిమారు చూడ్డం ఆనాటిసాయంకాలం. ·సాయంకాలపుషైరు, స్నేహితులు, సినిమా నీకిచ్చే ఆనందమూ, ఆరోగ్యమూ ప్రక్కనే వుంచుకుని పిచ్చివాడిలా ఎటో పరుగెడుతున్నావా?' అని పిచ్చి భావాల్ని బయటపెట్టింది ఆత్మ. పదిసెకండ్లు- ఏమో- అంతే! ఆవేళ ఆనందం అపరిమితం. ·షైరొద్దూ, స్నేహితులొద్దూ, సినిమా వొద్దూ' అనుకున్నా.

సందేహం కళ్ళలోకి వచ్చింది. ఊరుకుంది మరి ముందుమాటరాక నాలుక.

చూచాను. అర్థమైందిసంగతి. ప్రవేశపెట్టబోయే పాత్ర.

"స్నేహితులెవరూ ప్రశ్నించలేదూ? నీ ఆకస్మాత్తు మార్పుకి, వీవియోగం భరించగలిగారా?"

"ఆఁ! అదే చెప్పబోతున్నా. అందరికీ కష్టంతోచింది: కానీ, నిజంగా కష్టపడతగ్గ వారు,

ఆ! పేరెందుకు? ఈ పాపపు నోటనుచ్చరించి, అపవిత్ర పరచడం? పాపం! పరమానందం పడ్డాడు. అతనికేంతెలుసు? నేను అన్యాయంచేశాను. నాకెలాటి హక్కూలేదని తెలిసీ, ద్రోహంచేస్తున్నానని కూడ తెలిసి, అతని ప్రేమాంతరంగాన్ని, ప్రయోజనంగా తీసుకుని ప్రవర్తించాను. ఆమె! చెప్పానుగదూ? ప్రకృతిబాల! పరప్రాణి ఆనందమే! తన ఆనందం!

ఆ సాయంత్రం కెదురుచూసేవాడ్ని; ఈ చీకటిచిచ్చు కెదురుచూస్తున్నానని తెలీదు.

ఆమె 'కిలకిలా' నవ్వుతూంటే, శరీరంలో వేడినెత్తురుపట్టరానివేగంతో పరుగెత్తూంటే. ప్రక్కప్రక్కని అంటి కూర్చునేవాడ్ని; యిలా 'ధగధగా' తగలడ్తున్నప్పుడు. నెత్తురు గడ్డకట్టిపోయి కూర్చునే స్థితి ముందున్నదని తెలీదు,

ఎందుకు పుట్టిందా ఆబుద్ధి? ఎందుకు ప్రవర్తించానా అలా?"

"చూడు! అటు! రెండునక్కలు కాట్లాడుకుంటున్నై.

ఒక్క శవాన్ని పీక్కుతినేందుకు. ఎందుకంటావ్?" సమాధాన మేమీ లేదు. ఏదో ఆలోచిస్తూ, మాటేదీ రాక అలా చూస్తున్నాడు.

"అన్ని పీనుగులున్నాయే చుట్టూ, తలొకదిక్కూ పోతే తగవు లేకుండా, హాయిగా అనుభవించే యోగ్యత వుండే మరి. ఎందుకలా కాట్లాడుకుంటూ, పీనుగుపీకి ముక్కలై, నిరుపయోగంగా పడిపోతున్నా చూడకుండా పోతున్నాయి. అంత గుడ్డితనం ఎందుకు కల్గిందంటావు?"

"సహజమే! ప్రకృతిలీల! తెలీదు ఏమీ! నిందించలేం ఎవర్నీ! నా ఆత్మదిగూడా తప్పుకాదు! నిజమే! కాని ఒకరు బైటకితీసి అనుభవించబోతున్నదిది అనుభవ యోగ్యమని పొరబడి, తిరగబడే ఆ ఒక్క నక్కదీ తప్పా, కాదా?".

"తప్పేకానీ! ఆ ఒక్క నక్కని మరిచిక్కులు పడేందుకు ఇష్టంలేదు. ఇక్కటులు లేకుండా చిక్కేమార్గంవుంది, కప్పు బదేదారీ వుంది. కొట్లాట అవుతుంది అని తెలీక, తాను తగినంత మాత్రం అనుభవించి, సొత్తు సొంతదారుడివశం చేద్దామని తలంచివుండాలి."

"అంతే! అంతే అయింది. నాకు తెలిసింది ఆ సంగతి తల్లిదండ్రులు పెండ్లి ప్రయత్నాలు చేసినట్లు, వరుడు కుదిరినట్లు, వివాహం నిశ్చయమైనట్లు. అంతవరకే వినేసరికి, లోపల స్వార్థం కొట్టుకొంది, చేతకానితనం స్థలంచేసుకుంది, మంచిమార్గమనిపించింది. దినాలు గడిచిపోతున్నై నిర్భయంగా, నాకు అలాగెన్ని సాయంకాలాలు గడిచినా ఒకేసాయంత్రం నడిచినట్లుందేది. చేస్తున్నపని, కూస్తున్నద్రోహం; తగలెడ్తూంది ఆత్మని. హృదయం ఆకారం నశించి, నీరై పరుగెడ్తూంది. ఆ పరుగుకొన్ని పగళ్లూ, రాత్రుళ్ళునూ! పరుగు క్షణంలో ఆగిపోయింది. నీరు గడ్డకట్టిపోయిందంటే నమ్మండి!

ఆ వేళ మధ్యాహ్నం. మామూలుగదిలో కాలు పెట్టేసరికి తలదువ్వించుకుంటూన్నది వాళ్ళ అమ్మ చేత. నేను వచ్చిన అలికిడి విన్నదామె;

ఎవరూ నువ్వే! చెల్లెమ్మకు పెళ్ళిబాబూ!'

'ఎవరికండీ?'

'మన శాంతికోయ్!'

'ఆహా! మంచిదే!' అన్నది నాలుక—మధ్యకు రెండు ముక్కలవుతూ. మరక్కడ నిలబడేందుకు గానీ, మాడిపోయిన ముఖం చూపేందుకు గానీ మనస్సు ఒప్పలేదు. వచ్చేశాను. వచ్చారు మర్నాడు వారు. అప్పుడు నేనూవున్నాను దగ్గఱ. వరుడ్ని మా పరీక్షకు వదిలాడు పంతులుగారు.

'చూడు నాయనా! కుర్రాళ్ళు మీకు తెలుస్తుంది. మీరున్న అభిప్రాయంకి సరిపోవాలి గదూ, పిల్లమ్మ కులాసాకు?'

మాటాడేను భగ్నస్వరంతో. కానీ తియ్యని మాటలు, ఎందుకిచ్చాడా భగవంతుడు మాటాడే శక్తి? మాటాడేను. నన్నింత రెచ్చగొట్టి. అతనికింత రచ్చతెచ్చి, అతని చూపుల అర్థం, నన్ను అర్థం చేసుకుంటున్నయా? అని అనుమానపడ్డాను."

"అనుమానపడ్డావా? అక్ఖర్లేదు! అతడు అశేషజ్ఞాని, ప్రపంచపు అవస్థ ప్రతి అణువు తెలిసినవాడు అని ఆ చూపుల అర్థమే చెప్తూంది. అతడు నిన్నేమీ ఆటంకపరచేవాడు గానీ. అవస్థలు కలిగించి అనవసర అవమానము వారికి కలుగచేయ తలంచేవాడుగానీ కాదేమో అనుకుంటాను."

"అతడు అనుభవశాలి! ఆదర్శపురుషుడు అతన్ని తలచకుంటే ఈ క్షణంలో ప్రాణాలు ఎగిరిపోయినా బాధలేదనిపిస్తుంది. కానీ ఆ చూపులు, మాటలు, కని, విని ఆనందించాలవి చాటుతున్నాయి మీమాటలు నాకు క్షమించాలి!

'పెళ్ళికి ప్రయాణమేనా యేమిటి?' అడిగేశాను. స్వార్థంతో ఈర్ష్య, క్రోధం దుఃఖం అన్నీ కలగిపోయాయి. అన్నంలో ఆవకూర, పులుసు, కారంగుండ కలిసినా చూడకుండా నోట్లో పెట్టేసుకుని, గ్రుడ్లనీరు క్రక్కుతూ చూచాను ఆ ముఖం. తొణుకు, బెణుకులేకుండా వుంది,

'కాదు! ఊరికినే పెద్దవాళ్ళని చూచివచ్చేందుకి. మళ్ళా వస్తానులే!'

నాకు నమ్మకంలేదు.

వెళ్ళిపోయింది.

పెద్దన్నవచ్చాడు.

'పెళ్ళి నిశ్చయమైపోయింది. శుభలేఖలు ముద్రించాల్సిన బాధ్యతనీది' అన్నారు.

లేఖలు పచ్చగా వుండాలని వారంటుంటే, నేను ఎఱ్ఱలేఖలకు వెఱ్ఱిఊహలేస్తున్నాను.

పదిహేనురోజు లయింది.

అప్రయత్నంగా నా కళ్ళు బడ్డట్టు ఆవేళ. అన్నాళ్ళు తాను ప్రయత్నం చేసినా కొనసాగలేదట! గట్టి శాసనాలు ఇంట్లో పడ్డాయట! అదీ కారణం!

ఒళ్ళు మండింది.

గుండె 'ఝల్లు'మంది. 'రేపే సిద్ధంగావుండు. మరి!'

సమాధానం లేకుండా విడిపోయాం."

"విడిపోయారూ? లేదు! ఊరుకున్నావేం మరి చెప్పకుండా శాశ్వతంగా విడిపోయేందుకు మళ్లీ కలిసారు. అంతేనా?"

"కలిసాం. కలిసి కాలక్షేపం చేశాం. భయంతో ఆనందం అనుభవించాం. ఎన్నాళ్ళూ? దబ్బూ, నగలూ తగలదే వరకు. అప్పట్లో ఒక 'మణియార్డరు' వచ్చేది. ఒకమారుకాదు. సమయంలో ప్రత్యక్షమయే ఆ సహాయంలో నాకు మార్గ— కనిపించిలేదు. రూపాయలే!"

"కనిపించలేదు? నీకు కళ్ళుగూడా కనిపించలేదన్న మాట? ఎంతో హృదయప్రియ అన్న నీ 'శాంతి'కి ద్రోహంచేశావు. చెప్పవద్దూ?"

"లేదు! చెప్పలేదు. ద్రోహం నాలోవుంది. ధ్వంసంచేశాను. చేతులారా చంపేశాను. నాకు తెలుసు నాలో రోగాలు, వాళ్ళు ఆ 'యాంగ్లో యిండియన్' కులటల 'యింజక్షు' చేశారని. కానీ ద్రోహబుద్ధి! ఆమాయకురాలిని అన్యాయం

వేశాను. నటన! కేవలం నటన! ప్రేమాభినయం నేర్చుకున్నాను మరి! పోనీ, అమాయకంగా.

ఆమె అందుకుంటే, న్యాయాన్యాయ విచక్షణ లేకుండా, ‘పాపం’ ఆమెలో ప్రవేశించగలిగింది! కళ్ళులేనినాకు, ఒళ్ళుతెలియనినాకు, ఆమె కళ్ళలో కాంతి, శరీరంలో తేజస్సు నశించడం తెలీదు. ఆనాడు నాకు ‘వైరు’ తోపాటు డబ్బువచ్చేవరకు, కాంతి నడుస్తూ పడిపోయేవరకు. అలాగే పశు వృత్తిలో వున్నాను. వెళ్ళాను. ఆసుపత్రికి తీసు కెళ్ళాను."

"ఏముందీ కళ్ళుమూసుకుని గడిపేశినవి, నువ్వు మ్రింగేశినవి, దినాలుగానీ, ఆమె ప్రాణా లనీ నీకు తెలీదు!"

"ఈనాడు యిక్కడ కూర్చునేవరకు. మర్నాడే పగలుచాలా ఆలశ్యంగా లేచాను. రాత్రంతా నిద్దర లేక, పిచ్చిఊహలలో భయంతో సంచారం చేసే ఆత్మ అరిక్టేందుకు చాలకాకపోయింది. కళ్ళు మూయని కలతనిద్రలో, కళ్ళలోనికాంతి ఆరి పోయింది. ఉబ్బెత్తుగా పొంగిన హృదయంలో ఎడమపార్శ్వం కుళ్ళిపోయింది. శాంతి ఆకాశాన తెగిరిపోయింది. పరుగెత్తాను ఆసుపత్రికి. లోపల కాలుపెట్టకుండానే, ప్రక్కదారి చూపాడు ‘ప్యూను’. అలాగే అర్థంగాక వెళ్ళాను. చూచాను, అర్థంకాని అవస్థలో శాంతిని. కాదు! హేమంతిని! కుంతిని! ఏముందీ! నిశ్చింతగా, కాంతితోకూడు కున్న ముఖాన్ని. అంతే! మళ్ళా ఈ శ్మశానంలో నిప్పుప్రక్కని కూర్చుని ఏదో ప్రపంచశాంతిని తగలబెడుతున్నానని హృదయాం తరాళమునుండి వచ్చే వదంతి నాపుకుంటూ, కాస్తంత తెలివిలో ఆయన, మార—వస్తే, మరోమారు అ మూర్తీభవించిన శాంతం. ఆనం దం కల్గించే ఆమాటలు. శాంతినిచ్చే అ చూపులు. విని, కని, శాశ్వత శాంతి పొందుదామని వుంది." అని నావైపు చూచాడు. నాకు తెలియకుండానే నా కళ్ళల్లోనుండి నీరు కారడం, అల్లల్లాడిపోవడం చూదాడు, అలా నాకేసి ఓ నిముషం చూచి,

"అయ్యో! దౌర్భాగ్యుణ్ణి! ఎంత ఘోరం చేశాను! అకారణంగా వ్యధ కలిగించానే మరో జీవిని! నా జీవితం ఎంతకాలం వుంటే అంతకాలం యిలా ఎందరెందరో్ని జీవుల్ని బాధపెట్టేందుకు వెనుదీయను! మీరేనా, ఎంతటి గంభీర హృద యులు! ఉదార స్వభావులు! సుగుణవంతులు! వచ్చారూ అనుకుంటున్నా: ఈ దుర్మార్గుడ్ని క్షమించరూ? మీ హృదయసంక్షోభంగూడ కలి గించాను. మరెందుకీ బ్రతుకు?" అంటూ కూలి పోయాడు నాపాదాలమీద, మరి తలఎత్తలేదు. వెనుకతిరిగివచ్చాను, నల్లటి నిలయంలోకి లాగేయ బడ్డాడు సూర్యుడు. ముందు చూచాను నల్లటి బూడిద ప్రోగైనా శాంతిఆత్మని కప్పేస్తోంది. మధ్యనాతనిచేయిపడి. వెలితి కలిగిస్తూంది. చూస్తూంటే నాలుగువైపులా చీకటిప్రాకిపోయింది. నా శరీరం ప్రకృతిలో లీనమైపోయింది. మరో క్షణంకి మంచి గుండవుతుందేమో?

అప్పుడు నా శాంతిని నేను పొందగలనేమో?


# G. W. M. REYNOLDS' NOVELS

BOLD TYPE EDITIONS.

**Mysteries of the Count of London 17 vols. Rs. 17-0-0**

| | | Rs. | As. | | | Rs. | As. |
|---|---|---|---|---|---|---|---|
| Joseph Wilmot | 8 vols | 5 | 0 | Necromancer | 3 vols. | 2 | 4 |
| Ellen percy | 8 ,, | 5 | 0 | Soldier's Wife | 2 ,, | 1 | 8 |
| Mary Price | 8 ,, | 5 | 0 | May Middleton | 2 ,, | 1 | 8 |
| Rye House Plot | 4 ,, | 3 | 0 | Faust | 2 ,, | 1 | 8 |
| Young Duchess | 4 ,, | 3 | 0 | Leila | 2 ,, | 1 | 8 |
| Rosa Lambert | 4 ,, | 3 | 0 | Robert Macaire | 2 ,, | 1 | 4 |
| Margaret | 4 ,, | 3 | 0 | Mary Stuart | 2 ,, | 1 | 0 |
| Loves of the Harem | 4 ,, | 3 | 0 | Seamstress | | 1 | 0 |
| Massacre of Glencoe | 4 ,, | 3 | 0 | Alfred | | 1 | 2 |
| Virgin's Kiss | 4 ,, | 3 | 0 | Grace Darling | | 0 | 10 |
| Canonbury House | 3 ,, | 2 | 4 | Young Fisherman | | 0 | 12 |
| Mysteries of Old London | 3 ,, | 2 | 4 | Stories Told by a Gendrame | | 0 | 10 |
| Pope Joan | 3 ,, | 1 | 12 | Mysteries of Paris by Eugene Sue | | 1 | 0 |

ANANDA BODHINI OFFICE, P. B. NO. 167, MADRAS.